సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 7 । మే । 2023



పాలిసెట్‌కు ఏర్పాట్లు

పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పాలిసెట్ కో–ఆర్డినేటర్ కేడీవీ నరసింహారావు తెలిపారు. IIలో



తల్లిదండ్రులను గౌరవించాలి

తల్లిదండ్రులు, గురువులను ఎప్పుడూ గౌరవించాలని విజ్ఞాన్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య సూచించారు. IIలో

ఇద్దరికి కరోనా

మహారాణిపేట: జిల్లాలో శనివారం రెండు కరోనా కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో 188 మందికి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి కరోనా నిర్ధారణ అయింది. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 18 మంది చికిత్స పొందుతున్నారని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు వివరించారు.

న్యూస్‌రీల్

నగరానికి ఇద్దరు ట్రాఫిక్ ఏసీపీలు

దొండపర్తి(విశాఖ దక్షిణ): విశాఖ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ట్రాఫిక్ ఏసీపీలను నియమిస్తూ డీజీపీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్ ఏసీపీ–1గా ఎం.జాన్ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ–2గా కృష్ణా జిల్లా దిశ డీఎస్పీగా ఉన్న జి.రాజీవ్‌కుమార్ నియమితులయ్యారు. ఇక్కడ ట్రాఫిక్ ఏసీపీ–2గా విధులు నిర్వర్తిస్తున్న సి.శరత్‌రాజ్‌ను తాడేపల్లిగూడెం ఎస్‌డీపీఓగా బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్ డీఎస్పీగా ఉన్న బి.మోహన్‌రావు రైల్వే డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే ఏపీఎస్పీ డీఎస్పీగా ఉన్న ఎన్.మురళీకృష్ణను అనంతపురం బెటాలియన్ డీఎస్పీగా బదిలీ చేయగా, ఆయన స్థానంలో డీఎస్పీగా జి.ఎలియాసాగర్‌ను నియమించారు.

8న ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

కంచరపాలెం(విశాఖ ఉత్తర): పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) కోర్సులు పూర్తి చేసి, అప్రెంటిస్ చేయని అభ్యర్థుల కోసం కంచరపాలెం విశాఖ ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లోని నరవ ఐటీఐ కళాశాల ఆవరణలో ఈ నెల 8న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా–2023 నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, జోన్–1 ఉపసంచాలకుడు ఆర్.వి.రమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ అన్ని ట్రేడుల అభ్యర్థులతో పాటు మెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు కూడా అప్రెంటిస్ షిప్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్ షిప్ మేళాలో ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్‌ఈఎల్ (ఇండియా) లిమిటెడ్ వైజాగ్‌తో పాటు సుమారు 12కు పైగా ప్రముఖ ప్రైవేటు కంపెనీలు తమ సంస్థల్లో అవకాశం కల్పిస్తాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం ఉదయం 9గంటలకు తమ బయోడేటా, ధ్రువపత్రాలతో నేరుగా మేళాకు రావాలని సూచించారు.

విశాఖ @ 3

- 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో విశాఖకు 3వ స్థానం
- 82.68 ఉత్తీర్ణత శాతం నమోదు
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు
- బాలుర కంటే బాలికలదే పైచేయి
- మెరిసిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు

విశాఖ విద్య: విశాఖ జిల్లా విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో అదరహో అనిపించారు. శనివారం విడుదలైన ఫలితాల్లో జిల్లాలో 82.68 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గతేడాది కంటే మెరుగైన ఫలితాలు రావడం, రాష్ట్ర స్థాయిలో అడుగున ఉండే విశాఖ జిల్లా ఈ ఏడాది ఏకంగా మూడో స్థానం దక్కించుకోవడంతో.. ఇది సమష్టి విజయమని విద్యాశాఖాధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది 27,447 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా.. ఇందులో 22,692 మంది ఉత్తీర్ణులయ్యారు. తద్వారా 82.68 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలురు 14,213 మంది పరీక్ష రాయగా ఇందులో 11,507 (80.96 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 13,234 మంది పరీక్షలకు హాజరుకాగా వీరిలో 11,185 (84.52శాతం) మంది పాసయ్యారు. ఉత్తీర్ణతలో బాలురు కంటే బాలికలే పైచేయిగా నిలిచారు. మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలకు చెందిన 446 స్కూళ్ల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 49 స్కూళ్ల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.





విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, డీఈవో చంద్రకళ

విజేతలకు కలెక్టర్ అభినందన

విశాఖ విద్య: 10వ తరగతి ఫలితాల్లో జిల్లాకు చెందిన ప్రభుత్వ యాజమాన్య విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంపై కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున సంతోషం వ్యక్తం చేశారు. ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాల్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించగా.. వారిని శనివారం కలెక్టర్ తన చాంబర్‌లో అభినందించారు. ఫలితాల్లో విశాఖ జిల్లా మూడో స్థానం కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. అడ్వాన్స్ సప్లిమెంటరీపై దృష్టి సారించి జిల్లాలో శతశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. డీఈవో చంద్రకళ, ఏపీసీ శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో గౌరీ శంకర్, డీసీఈబీ సెక్రటరీ కృష్ణ కుమార్, ఏపీవో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ క్లాసులే అత్యధికం : ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. ఉత్తీర్ణతలో రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకున్న విశాఖ జిల్లా విద్యార్థులు.. ప్రథమ శ్రేణి మార్కుల సాధనలో కూడా రాష్ట్ర స్థాయిలో నాల్గో స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణులైన 22,692 మందిలో ఫస్ట్‌క్లాస్–18,591, సెకండ్ క్లాస్–2,918, థర్డ్‌క్లాస్–1,183 మంది సాధించారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు మార్కుల సాధనలో రాష్ట్ర స్థాయిలో పోటీపడ్డారు. పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో డీఈవో చంద్రకళ నేతృత్వంలోని జిల్లా విద్యా విభాగం తీసుకున్న చర్యలతో ఈ ఫలితాలు సొంతమయ్యాయని ఉపాధ్యాయులు అంటున్నారు.

శ్రమించి.. ఫలితం సాధించా



మణికంఠకు స్వీట్ తినిపిస్తున్న తాతయ్య భాస్కర్

మా నాన్న చనిపోయారు. అమ్మ వ్యవసాయ కూలీ. మల్కాపురంలో తాతయ్య వద్ద ఉంటూ చదువుకున్నాను. పాఠశాల టీచర్ల ప్రోత్సాహం.. నా శ్రమ వల్ల మంచి మార్కులు సాధించా. ఐఏఎస్ కావాలన్నదే లక్ష్యం. – మణికంత, ఎంపీఎల్ హైస్కూల్ మల్కాపురం

ఐపీఎస్ అవుతా..



తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాను. నేను బాగా చదువుకొని ఐపీఎస్ అధికారి అవుతా. పేదలకు సేవలు చేయడమే నా లక్ష్యం. – జామి కల్పన, ఏపీ రెసిడెన్షియల్, భీమిలి

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నవుతా



మా నాన్న ఎలక్ట్రీషియన్, అమ్మ వలంటీర్. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా విని ఇంటి దగ్గర ఎప్పటికప్పుడు చదువుకునేదానిని. భవిష్యత్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నవుతా. – పితాని ఖెజియా, నడుపూరు జెడ్పీ హైస్కూల్

వారి ప్రోత్సాహం వల్లే..



నాన్న ప్రైవేట్ ఉద్యోగి. తల్లి విజయ గృహిణి. వారి ప్రోత్సాహం మరిచిపోలేను. ఉపాధ్యాయుల బోధన వల్లే మంచి మార్కులు సాధించాను. ఐఐటీలో చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలన్నదే నా లక్ష్యం. – డబ్బీర్ లలిత సాయి, జీవీఎంసీ–సీఎంఆర్ ప్రకాశరావుపేట స్కూల్

ఐఐటీలో చదువుతా..



మా నాన్న ప్రైవేట్ వర్కర్. అమ్మ బ్యూటీషియన్‌గా పనిచేస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల మంచి మార్కులు సాధించాను. ఐఐటీలో ఇంజినీరింగ్ చేయాలనేది లక్ష్యం. – బి.జ్యోతి స్వరూప అంజలి, కణితి జెడ్పీ హైస్కూల్

ఇది సమష్టి విజయం



వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయడం ద్వారానే ఆశించిన స్థాయిలో ఫలితాలు వచ్చాయి. ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, పర్యవేక్షణాధికారుల సమష్టి కృషి ఫలితమిది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కార్పొరేట్‌కు దీటైన ఫలితాలు సాధించడం శుభ పరిణామం. విజేతలైన విద్యార్థులకు అభినందనలు. – ఎల్.చంద్రకళ, డీఈవో, విశాఖ

ప్రభుత్వ విద్యార్థులు అదరగొట్టారు

- కార్పొరేట్‌కు దీటుగా సత్తా చాటారు
- 63 మందికి 570కు పైగా మార్కులు
- ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో పలువురికి 100కి 99 మార్కులు

విశాఖ విద్య: 10వ తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అదరగొట్టారు. ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని స్కూళ్లలో విద్యనభ్యసించిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం ద్వారా.. చదువుల్లో తామెంటో నిరూపించుకున్నారు. ఇంగ్లిష్, గణితం సబ్జెక్టుల్లో సైతం వందలాది మంది విద్యార్థులు 90 పైగానే మార్కులు సాధించడం విశేషం. ప్రభుత్వ స్కూళ్లల్లో ఇటీవల వరకు 500 మార్కులు వస్తే గొప్పగా చెప్పుకునే పరిస్థితులు ఉండేవి. కానీ ఇంగ్లిష్ మీడియంలో బోధన, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు మించి మార్కులు సాధించారు. జిల్లా విద్యాశాఖాధికారులు ప్రకటించిన జాబితాలో 63 మంది 570 పైగా మార్కులు సాధించారు.

సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినులు

భీమునిపట్నం, పద్మనాభంలో శతశాతం ఉత్తీర్ణత

విశాఖ విద్య: 10వ తరగతి ఫలితాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయాల విద్యార్థులు 94.66 శాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు వెల్లడించారు. భీమునిపట్నం, పద్మనాభం కేజీబీవీల నుంచి పరీక్ష రాసిన విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ రెండు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆనందపురం కేజీబీవీ నుంచి 38 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా, ఇందులో 32 మంది పాసయ్యారని తెలిపారు. ఇక్కడ 84 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, మంచి మార్కులు సాధనకు తోడ్పాటునందించిన ఉపాధ్యాయులను అభినందించారు.

రెండు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయండి

జోన్–2లో జరుగుతున్న పనులపై మేయర్ సమీక్ష



అధికారులతో చర్చిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

ఆరిలోవ: జీవీఎంసీ జోన్–2 పరిధి 9వ వార్డు నుంచి 13వ వార్డు వరకు జరుగుతున్న అభివృద్ధి పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెదగదిలిలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం జీవీఎంసీ ప్రధాన ఇంజినీర్ రవికృష్ణరాజు, ఉప కార్యనిర్వహణ అధికారి వంశీకృష్ణ, సహాయ ఇంజినీర్ అప్పాజీతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఏఏ పనులు జరుగుతున్నాయి.. ఎంత వరకు పూర్తయ్యాయి.. నిధులు ఎంత ఖర్చయ్యాయి? తదితర అంశాలపై చర్చించారు. చినగదిలి సాయిబాబా ఆలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు గురించి తెలుసుకున్నారు.

ముదపాక లేఅవుట్ భూములపై విచారణ



రికార్డులు పరిశీలిస్తున్న అడ్వకేట్ కమిషనర్ లక్ష్మీనారాయణ. చిత్రంలో కలెక్టర్ మల్లికార్జున

సింహాచలం: పెందుర్తి మండలంలోని ముదపాకలో జగనన్న లేఅవుట్ ఏర్పాటుకు సేకరించిన ల్యాండ్ పూలింగ్ భూముల అంశంపై రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ శనివారం విచారణ చేపట్టారు. ప్రభుత్వం 30 ఏళ్ల కిందట ముదపాకలోని పోరంబోకు భూములను జీవనోపాధి కోసం రైతులకు ఇచ్చింది. కాగా.. జగనన్న ఇళ్ల కోసం ఆ భూములను ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో వెనక్కి తీసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు కూడా తమ భూములను ఇచ్చేందుకు స్వచ్ఛందంగా అంగీకరించారు. అయితే రెవెన్యూ యంత్రాంగం సర్వే నివేదికలను మార్చేసి తమకు అన్యాయం చేస్తోందని.. తమ భూములు ఇవ్వమంటూ కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో గత ఏడాది జూలైలో ఆ రైతులకు చెందిన భూములకు సంబంధించి కోర్టు స్టే ఇచ్చింది. ఈ తరుణంలో అధికారులు మిగతా భూముల్లో లేఅవుట్ పనులకు ఉపక్రమించారు. ఇదిలా ఉండగా కోర్టు స్టే ఇచ్చిన భూముల్లో కూడా అధికారులు లేఅవుట్ పనులు చేస్తున్నారని 23 మంది రైతులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు వేశారు. స్టే ఉన్న భూముల జోలికి వెళ్లకుండా మిగతా భూముల్లోనే లేఅవుట్ పనులు చేస్తున్నట్లు అధికారులు కోర్టుకు విన్నవించారు. దీంతో వాస్తవ పరిస్థితులు కోర్టుకు నివేదించేందుకు రైతుల తరఫున న్యాయవాది హైకోర్టు అడ్వకేట్ కమిషనర్‌తో విచారణ జరిపించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు న్యాయస్థానం విచారణ అధికారిగా అడ్వకేట్ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణను నియమించింది. శనివారం ఆయన ముదపాక లేఅవుట్‌ను పరిశీలించారు. పలువురికి నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. కోర్టును ఆశ్రయించిన రైతుల తాలూకా రికార్డులు, వారికి చెందిన భూములను పరిశీలించారు. ఈ తరుణంలో అక్కడకు వచ్చిన కలెక్టర్ మల్లికార్జున కూడా విచారణలో పాల్గొన్నారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్ విచారణకు హాజరయ్యారు. సమగ్ర విచారణ నివేదికను అడ్వకేట్ కమిషనర్ హైకోర్టుకు సమర్పించనున్నారు.

700 కిలోల పీడీఎస్ బియ్యం పట్టివేత



ఆరిలోవకాలనీలో 358 నంబర్ డిపోలో అదనంగా నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యంతో విజిలెన్స్ సీఐ కోటేశ్వరరావు


ఆరిలోవ: ఆరిలోవలో అనధికారికంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్, పౌర సరఫరా విభాగం అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్ సీఐ కోటేశ్వరరావు, సివిల్ సప్లయ్ ఆర్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆరిలోవ కాలనీలో రేషన్ సరకులు పంపిణీ చేస్తున్న ఓ వ్యాన్ ఎండీ ఆపరేటర్ పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీంతో విజిలెన్స్ సీఐ కోటేశ్వరరావు సిబ్బందితో ఆ ప్రాంతానికి చేరుకున్నారు. సంబంధింత వ్యాన్ వద్ద కొంతసేపు నిఘా పెట్టారు. ఆ వ్యాన్ ఎండీ ఆపరేటర్ మురళీ శేఖర్ రేషన్ కార్డుదార్ల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తుండగా పట్టుకున్నారు. అనంతరం సివిల్‌సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సివిల్ సప్లయ్ ఆర్ఐ రమేష్ అక్కడకు చేరుకున్నారు. ఆ బియ్యాన్ని నిల్వ ఉంచిన 358 నంబర్ రేషన్ డిపోలో తనిఖీ చేశారు. ఆ డిపోలో అదనంగా 700 కిలోలకు పైగా పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డిపో సీజ్ చేశారు. డిపో డీలర్‌తో పాటు వ్యాన్ ఎండీ ఆపరేటర్ మురళీ శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు పౌర సరఫరా విభాగం ఆర్ఐ రమేష్ తెలిపారు. ఇదిలా ఉండగా రేషన్ సరకుల సరఫరా వ్యాన్ ఎండీ ఆపరేటర్ మురళీ శేఖర్ పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి అనధికారికంగా నిల్వ ఉంచి సివిల్ సప్లయ్ అధికారులకు పట్టుబడటం ఇది మూడోసారి.

ఆర్‌వీఎన్‌ఎల్ ఉద్యోగులకు ప్రతిభ అవార్డులు



అవార్డులతో ఉద్యోగులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న నవరత్న కంపెనీ రైల్ వికాస్ నిగమ్ ఉద్యోగులకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను శనివారం ప్రదానం చేశారు. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా నిర్వహించిన వేడుకలో ఆర్‌వీఎన్‌ఎల్ చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ వి. రామునాయుడు, ఎస్ అండ్ టీ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ జనరల్ మేనేజర్ సుక్ దయాల్ శర్మ చేతుల మీదుగా అవార్డులు, ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ గతేడాది సంబల్‌పూర్–టిట్లాగర్, విజయనగరం–టిట్లాగర్ 82 కిలోమీటర్ల డబ్లింగ్, ట్రిపులింగ్ కమిషనింగ్ పూర్తి కావడం అభినందనీయమన్నారు. ఈ రూట్‌లో డబ్లింగ్, ట్రిపులింగ్ లైన్లు రావడం వల్ల ప్రయాణ సమయం తగ్గిందన్నారు. దీంతో పాటు కొత్త ప్లాట్‌ఫాం, న్యూ స్టేషన్ బిల్డింగ్స్, కొత్త వెయిటింగ్ హాల్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, దీనివల్ల ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంజినీర్లు, ఉద్యోగులను ఆయన అభినందించారు. ఇకపై ప్రతి ఏడాది బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందజేయనున్నట్టు వెల్లడించారు.



Education

■ 10th / Inter / Degree Failed (Dont worry) Complete in Short Period and Join for Further Studies in 2023-2024, Pass Guarantee Guidence. Ph : 90599 10102 [V- 1876]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (All Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 4283]

Goods

SHOP FOR SALE

■ Good Running Franchisee Tea Shop For Sale Near chitralaya Mall Jagadhamba VSP. Cont : 87123 64133, 98855 41820 [V- 776769]

Real Estate

■ నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

BUILDING CONSTRUCTION

■ మేము పల్లపు ప్రాంతాలలోని ఇళ్లను పైకి ఎత్తుతాము, తరలిస్తాము. సంప్రదించండి. ఫోన్ : 9380602669, 7904867117 [H-1069594]

COMMERCIAL

■ 2 Acres Industrial Land For Lease with 12000 sqft shed, 80 hp power suitable for factory or godown at Yeleswaram, kakinada dist 7396443322 [HA-00891]

COMMERCIAL PLOT FOR SALE

■ 195 Sqyds North Facing Commericla VUDA Plot on 100 ft. Double Road, Near Kommadhi Junction. Madhurawada. Ph : 98496 88299 [V- 5915]

FLAT FOR SALE

■ Three Bed Room Flats for sale Under Construction 1350 Sft. Area Ayodhya Nagar, Madhurawada, VSP. Ph : 99856 29565 [V- 775193]

■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ Flat for sale 3 BHK 2400 Sft @ Rs.6999/- East Facing Madhavadhara VUDA Colony. Cont : 94409 77223, 94415 56746 [V- 1854]

■ RERA Approved / Brand New Flat For Sale @ PARADESIPALEM, Vizag. Ajanta Arcade, Marikavalasa, Paradesipalem Near Metro & Pollock International School 1315 Sft 2 BHK, 1 Car parking. Ph : 99661 21196, 93812 03466 [V-1851]

■ Flats for sale in Prahaladapuram, GPT 3 BHK 1550 Sft. E/F 2 BHK 1100 N&S Facing Handing over December 2023. Sri Sai Builders. Ph : 95810 49999, 96963 39999 [V-6511]

■ 2BHK Luxury Flats 920 Sft. North & South Facing Flats @ Madhurawada Besides Max Showroom. (2 Months to Occupy). Ph : 96663 69198, 94939 46978 [V- 5911]

■ Direct Owner, Ready to Occupy 2 & 3 B/R Flats, 1100 Sft, Lift Car Parking @ LBG Nagar, Ayyannapeta, VZM. Ph : 91331 71710, 98491 71710 [V-4341]

■ 560 Sft. 2 BHK E/F, Two Wheeler Parking 9 Ft. Road. Backside of GVMC Board School Harijan Street Allipuram. Ph : 91215 38353. At Lowest Price [V- 5913]

■ 3 BHK E/F 1750 Sft. 5th Floor Kommadhi Gayatri College, 1 BHK 600 Sft N/F Tagarapuvalasa, Nr. NH-5, 5th Floor. Ph : 98481 99093, 98491 57288 [V- 5690]

■ 3BHK 1400 Sft Flat with Cupboards Marble FLR, CP, Xlent view, 24 Hrs. Wtr., @B.S.Layout, Sithammadhara. @ 98 Lakhs. Ph : 92906 63125, 88976 93208 [V- 5910]

■ గోపాలపట్నం యల్లపువాని పాలెం 20 అ॥ రోడ్డులో GVMC ప్లాన్ ద్వారా నిర్మాణంలో ఉన్న East Facing 3 BR / 2 BR Flats, కార్ పార్కింగ్, 80% SBI PNB Fin..తో అమ్మకానికి కలదు. ఫోన్ : 79975 83399 [V- 10506]

■ Ready to Occupy : 2BHK & 3 BHK Flats in PVR Luxury Avenue Apartments near Gayatri Engineering College, Astalakshmi Temple Back side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V- 10505]

■ New East Facing BHK 1440 Sft Flats For Sale (Individual Floor) Near NAD. Ph : 97056 99402, 81211 94944 [V- 10454]

■ Free Furniture, Less price, More Amenities with Luxury Living, Gated Community Apts @ Gajuwaka. Ready to Move. Ph : 92466 44108 [V- 4282]

■ సుజాతనగర్‌లో 2 BHK ఫ్లాట్ రూ. 42 లక్షలకే అమ్మకం. W/F, ఫుల్ కంబోర్డ్స్, సీలింగ్, లిఫ్ట్, జనరేటర్, కార్‌పార్కింగ్. మెయిన్ రోడ్‌కు 500మీ॥ దూరంలో. ఫోన్ : 88941 99419 [V-623]

■ 1475sft ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఎండాడ కావలసిన వారు సంప్రదించండి. 8885252404. [C-784714]

■ 1750 sft Ready to Occupy P.M. Palem 1st bus stop. 1125 & 1065 sft lost bust stop. 9440129192, 9615566666. [C-1161215]

HOUSE FOR SALE

■ N/E Corner 2 Floors + Pent House 222 Sq. Yds; 8 BHK, 3 Shop Car Parking, 50K Rents, Kapparada, Kancharapalem, Ph : 93931 01278, 80744 36484 [V- 10411]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V- 780428]

■ పెందుర్తి సరిపల్లి భాష్యం స్కూల్‌కి 200 మీ॥ దూరంలో W/Road North Entrance. 110 చ॥గ॥ G+1 Ready to Move అమ్మకంనకు కలదు. ఫోన్ : 92478 18207, 96421 83777 [V- 10467]

INDIVUDUAL HOUSE FOR SALE

■ గోపాలపట్నం మెయిన్ రోడ్ రామాలయం వెనుక 3 సైడ్స్ 15'రోడ్స్ కలిగిన 1st, 2nd, 3rd ఫ్లోర్స్ గల పాత బిల్డింగ్ అమ్మకం. నో కార్ పార్కింగ్ 75 L. నిగోషబుల్. ఫోన్ : 95810 49999 [V-6512]

LAND FOR SALE

■ 33 సెంట్లు 40 అడుగుల రోడ్డు లేఅవుట్ అనుకొని ఉన్నది. కొరాడ గ్రామం, పద్మనాభం మండలం, హైవేకి 4 కి.మీ. దూరంలో. ఫోన్ : 62811 62787 [V- 4213]

■ 1.30 Acre Land, 40Ft BT Road, Land Atached to Layout @ Korada, Padmanabha Mandal 4 km to Highway. Ph : 94929 31969, 90326 30254 [V-4250]

■ R తాళ్ళవలస పెట్రోల్‌బంకు ఎదురుగా దొరతోట వెళ్ళే తారురోడ్డుకి అనుకొని కమర్షియల్ స్థలం 970 గ॥ (97x90), East. F.Rs.32 వేలు గ॥ సంప్ర: 9989533457 [G-7007]

LEASE / SALE

■ పౌడర్ కోటింగ్ ఫర్నిచర్ ఇండస్ట్రీ (మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న) లీజుకు గాని అమ్మకమునకు గాని కలదు. సెల్ : 9885564599 [G-79]

PLOT FOR SALE

■ Pendurthi Janachaitanya Layout, Near Railway Station. 30x60=200 Sq.yds. East, 30x59=195 Sqyds. West. Ph : 94401 08869 [V- 5912]

■ Kapuluppada Beach Road, Nr. Blue Marino Villas 1800, 1200, 700 & 200 Sqds. VUDA Plots & Bheemili, Nidigattu 530 Sqds sale. Ph : 88229 09999 [V- 2768]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 12 లక్షలకే 1 BHK Flat @ అచ్యుతాపురం. ఫోన్ : 88852 87788 [V- 794510]

■ VUDA Approved Land 357 Sqyds Near By 1KM from Pendurthi Jn. Towards Sabbavaram North & West 40 Feet Road. Price 35,000/- per Sqyd. Ph : 96424 06518 [V- 776929]

■ Kothavalasa 338 Sq.yd North, East Facing, 11K / Sq.yd, 2 KM From Kothavalasa Bus Station, Opp : Z P Govt High School. Ph : 74167 83255, 80196 26583 [V-776924]

■ VMRDA అప్రూవ్‌ల్ లే అవుట్ INS కళింగకు అతి చేరువలో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ప్లాట్స్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 99516 11123 [V- 10468]

■ మధురవాడలో 3000 గజాలు మరియు Airport Bhogapuram వరకు అర ఎకరము నుంచి 100ac వరకు NH16 అనుకొని కమర్షియల్ లే అవుట్ పర్పస్ ల్యాండ్స్ కలవు. కొన్న, అమ్మిన సంప్రదించండి. శిరుగుడి వాసు 9868029694. [S-1154295]

■ HMDA Final Approved Residential premium villa & Villa plots luxury bank approved gated community, entire Layout compound wall. 100 feet road facing with all amenities on Tellapur to Shankarpally main road, near Financial District, Hyderabad. Plot sizes 183 to 600 sq yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS only [HA-29401]

■ Chepaluppada Sindhu Nagar Greater vishakapatnam Municipal Corporation 220 Sqyds N/F Plot For Sale Ph: 9424216293 / 9030443068. [HA-93228]

TO - LET

■ 3 Strate Rooms phorshion, ordanary flooring, 1st floor, Batchlors / Vegitarain family only, Seethammapeta. Ph : 92960 57726 [V- 778131]

■ MVP Colony Luxurious 3 BHK 2207 sft with 2 Car parking, well furnished east facing 4th floor Eden Gardens for rent. Ph : 92908 96302 [V- 1855]

■ 1st Floor, 2nd Floor Each 1000 Sft. for Office, School, Coaching Center Gopalapatnam Petrol Bunk Jn. beside Gas Office. Ph : 92466 17000, 97003 67967 [V- 10428]

Services

BUSINESS OFFER

■ గాజువాకలో మంచి రన్నింగ్‌లో ఉన్న మిల్క్‌షేక్ అండ్ ఫుడ్ షాపునకు పార్ట్నర్ కావలెను. పార్ట్నర్ లేదా సేల్‌కు కలదు. హెల్పర్స్ కావలెను. ఫోన్ : 99893 36989 [V- 5916]

■ కొనుగోలు ద్వారా అదనపు ఆదాయం సంపాదించుకొనుటకు 2.30 లక్షలకే 100 గజాల శ్రీగంధం ఫాంలాండ్. 3.50 లక్షలకే 100 గజాల ఎర్ర చందనం ల్యాండ్. విశాఖ పరిసర ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలు (వుడా ప్లాట్స్) (గేటెడ్ కమ్యూనిటీ) అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్ ఫోన్ : 63001 72408 [V-1863]

■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్ 9310515624, 8800496710 [DA-36266]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10521]

HEALTH CARE

■ Green Therapy అనే నేచురల్ పద్ధతి ద్వారా వాపులు, తిమ్మిర్లు, గడ్డలు, మెడనొప్పి, డిస్క్ సమస్యలు, మోకాళ్ళ అరుగుదల, బి.పి., పక్షవాతం, షుగర్ కేవలం 3 రోజుల్లో మార్పు, మీ ఇంటివద్దనే చేయబడును. ఫోన్ : 73962 06006, 93962 06006 [V-776933]

OLD A/C BYING

■ More Value any onld A/C Buying 4000/- to 5000/- below 5 yr. Ac Buying 6000/- to 12,000/-. Scrap A/C Buying 2500-3000. All A/Cs Buying. Ph : 95509 53369 [V- 776932]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794512]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794513]

రొయ్యల చెరువు అమ్మకం

■ తుని దగ్గర 9 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 83090 70869 [P- 1233076]

SOFA WORKS

■ KC HOME DECOR Sofa Repairs, Window Blinds, Head Boards, Maddilapalem, Vizag. Ph : 84999 22277 [V- 775236]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1865]

Wanted

■ మా కంపెనీ నందు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌తో మెటీరియల్ వర్క్ చేయగల స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. 8341371684 [G-786221]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 7815811791 [G-786218]

■ Wanted Site Supervisor Qualification ITI or Degree. Age below 35 Years. Bike Compulsory Sal : 15K Interview on Monday 11AM. Sri Sai Builders. Ph : 99885 79999 [V- 17661]

■ పెందుర్తి, కొమ్మాది & సిటీలో స్కూల్ బస్సు నడుపుటకు డ్రైవర్స్ కావలెను. సంప్ర : 95024 99849 [V- 1239]

■ మధురవాడ, రుషికొండ ఏరియాలో పనిచేయుటకు Male సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం : 13,500/-, 12 గం॥ డ్యూటీ, 10th పాస్. ఫోన్ : 63033 64553, 88970 35763 [V- 6506]

■ విశాఖపట్నం కాంప్లెక్స్ ఏరియాలో పని చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 15,500/-, 12 గం॥ డ్యూటీ, 10th పాస్. ఫోన్ : 63033 64553, 88970 35763 [V- 6505]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 97017 19746 [V- 2358]

■ హేమశ్రీ ఫుడ్ కోర్టులో పనిచేయడానికి మీల్స్ మాస్టర్, చైనీస్ మాస్టర్, సప్లైర్స్, హెల్పర్స్ మరియు క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. భీమిలి. ఫోన్ : 63093 29325 [V- 2359]

■ Wanted Experience Staff Male or Female to work in Medical Shop at Gajuwaka. Ph : 75692 85029 [V-6513]

■ సిరిపురం ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 12 గం॥లు, శాలరీ 14 వేలు. P.F, ESI కలదు. ఫోన్ : 98499 59220, 83280 38452 [V-1871]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీమేల్ టెలీకాలర్స్ (Exp/Fresh) మరియు అనుభవంగల మార్కెటింగ్ స్టాఫ్ వెంటనే కావలెను. ఫోన్ : 76749 85619 [V- 1864]

■ Wanted Experienced IIT Incharges, Computer Operators, Eduhunt IIT Academy, Akkayyapalem, VSP. Send UR Resume to Ph : 94926 35462 [V- 1860]

■ Wanted Part time Tutors, 2 Months Qlf : M.Sc Micro Biology / Bio Tecnology / Bio Chemistry. Exp. Min 1 Yr. In Lab or Teaching. Salary : Negotiable, Cont : 92810 09684, 92810 09677. Work place : Kakinada, Rajahmundry, Visakhapatnam [V- 794515]

■ Required Female Telecaller cum System Operator for 1 FB Akkayyapalem. Fixed Salary + Incentives. Cont : 99087 37571 [V- 776930]

■ Wanted Security Guards Law College. 12 Hr. duty, Sal : 14,000/-, Near M.V.V.Apartments Double Road. Ph : 98667 11259, 73869 11259 [V- 776856]

■ Wanted Experienced Beauticians and Helpers at Madhavadhara Cont : 99495 81495 [V- 776934]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్ బాయ్స్ (M), హౌస్‌కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2321]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V- 2300]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd. VRS, టీచర్స్ కావలెను. F/P టైం, శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 98482 27077 [V- 2341]

■ Wanted Spoken English Faculty & Software Trainer for Datapro, Gajuwaka Branch, Good Salary. Ph : 99596 17457 [V- 4330]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సూపర్‌వైజర్‌లు మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఫోన్ : 93812 41188 [V-2810]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ ప్రకాశం జిల్లా, ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. Q: 10th - MBA. జీతం + కమీషన్, భోజనం + ఫ్రీ రూమ్‌కలదు. ✆ 63046 42825, 77807 51944 [O-787138]

■ ప్రముఖ సంతాన సాఫల్యత హాస్పిటల్‌లో పనిచేయుటకు M.D (గైనకాలజిస్ట్) MBBS, BAMS, BHMS Partime/ Full Time డాక్టర్స్ కావలెను. మంచిజీతం (Negotioble) ఇవ్వబడును. Krishna Temple దగ్గర, జిల్లా పరిషత్ జంక్షన్, విశాఖపట్నం. ✆ 96525 67886 [OA-841]

■ Wanted Counsellors, Marketing Team Leaders, Female Tele Callers, Male Class Incharges, Computer Operator, Salary: 10,000 to 15,000/- Qualification: Any Degree. Job Location : Vizag, Age: 25 to 45. Contact: 9248733302, 9248713330 [G-4226]

■ విజయవాడలో కొత్తగా ప్రారంభం కానున్న కంపెనీలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. Q: 10th to డిగ్రీ P.F. వ: 28 సం॥లోపు. ఎటువంటి ఫీజులు లేవు. శిక్షణలో 9000 to 12000, రూం+భోజనం ఫ్రీ సంప్ర: Office No. 9949554873 [W-6962]

■ Paramount Med Requires M/F for Call Center, Packing and DSeliveries Ph: 8333905214 [HA-1157]

■ ప్రముఖ ఫార్మా/మాన్యుఫ్యాక్చరింగ్ కం॥కై SSC, ఇంటర్, డిగ్రీ, ITI, డిప్లొమా, B.Tech, M.Tech, D/B/M, M. ఫార్మసీ, B.Sc., M.Sc., (F/E). మంచి జీతం. ఫోన్.9515013946. vignanservices1@gmail.com [HA-13756]

■ Reputed Transport Organisation Required Automobiles Mechanics, Engineers and Assistant Technicians. 5-10yrs Exp., Attractive Salary. Work at Vizag Ph : 8897988869 [HA-13752]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]

■ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ కాలేజ్, గురుకుల పాఠశాలల్లో Outsourcing పద్ధతిన పనిచేయుటకు ఫ్యాకల్టీ కావలెను. జీతం: 20వేలు, ✆ 82977 97197. [T-4262]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాలిసెట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

మురళీనగర్: పకడ్బందీగా పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పాలిసెట్ కో-ఆర్డినేటర్ కేడీవీ నరసింహారావు తెలిపారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 38, భీమిలిలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రతి గదికి 24 మంది ఉండే విధంగా రూమ్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 10న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించేది లేదన్నారు. విద్యార్థులను పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. నగరాన్ని ఆరు రూట్లుగా విభజించి పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. కేవలం నగరంలోనే 11,798 మంది పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

హాల్‌టికెట్ జారీకి ప్రత్యేక ఏర్పాట్లు

హాల్ టికెట్ రాని వారికి మళ్లీ జారీ చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఫీజు చెల్లించిన వారు/ఫీజు చెల్లించినప్పుడు సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న వారు కోఆర్డినేటింగ్ కేంద్రాలను సంప్రదించాలి. ఈ కేంద్రాల్లో వీరు ఫీజు చెల్లించిన వెంటనే ప్రత్యేక ప్రోగ్రామ్‌లో హాల్ టికెట్లు జారీ చేసి పరీక్ష కేంద్రాలను కేటాయిస్తారు.

తల్లిదండ్రులను గౌరవించే వారికే ఉన్నత స్థానం



విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరిస్తున్న విజ్ఞాన్ సంస్థల చైర్మన్ రత్తయ్య, గూగుల్ హెచ్‌ఆర్ భవ్య

అగనంపూడి (గాజువాక): జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లిదండ్రులు, గురువులను ఎప్పుడూ గౌరవించాలని విజ్ఞాన్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య విద్యార్థులకు సూచించారు. పలు మల్టీ నేషనల్ కంపెనీల్లో కొలువులు పొందిన దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల, కాపుజగ్గరాజుపేట మహిళా ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 1,200 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞాన్ సంస్థపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. విద్యార్థులు సంస్థల్లో మంచి వేతనంతో ఉద్యోగాలు పొందడానికి తల్లిదండ్రులు అందించిన సహకారం, కళాశాల అధ్యాపకుల కృషి ఎనలేనిదన్నారు. ఎప్పటికీ తల్లిదండ్రులు, గురువులకు రుణపడి ఉండాలని, అటువంటి వారికి మాత్రమే సమాజంలో మంచి పేరు ఉంటుందని, ఉన్నత స్థానానికి చేరుకుంటారని అన్నారు. కార్యక్రమంలో గూగుల్ హెచ్‌ఆర్ మేనేజర్ కొనేని భవ్య, కళాశాల రెక్టార్ వి.మధుసూదన రావు, సీఈవో శ్రీకాంత్, ప్రిన్సిపాల్స్ జె.సుధాకర్, బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపాల్ రవీంద్ర, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ డీన్ బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతిలో వన్ వరల్డ్ సత్తా

తాటిచెట్లపాలెం: 10వ తరగతి ఫలితాల్లో పెదవాల్తేర్, లాసన్స్ బే కాలనీలోని వన్ వరల్డ్ స్కూల్ మంచి ఫలితాలు సాధించింది. మొత్తం పరీక్షలు రాసిన 59 మందికి 59 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 21 మంది 90 శాతం పైగా మార్కులు సాధించారు. గతేడాది కూడా ఈ స్కూల్ ఇలాంటి విజయాన్నే సాధించింది. ఇక్కడి విద్యార్థులంతా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, పేద వర్గాలకు చెందిన వారే. విజేతలను స్కూల్ డైరెక్టర్ సూర్యనారాయణరెడ్డి, సమన్వయ కర్త ఆది లక్ష్మి, హెచ్‌ఎం మెహాజబీన్ అభినందించారు.